అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 01 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

**- ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి రఘునాథరెడ్డి**



**పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి**

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 31, ప్రభాతవార్త**

రాష్ట్రంలో పేదరికంలేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు అనునిత్యం పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. మండలంలోని ఇనగళూరు పంచాయితీ గాజుకుంటపల్లి, వెంకటాపురం పంచాయితీలోని నారప్పగారిపల్లి, నల్లగుట్లపల్లిలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్దిదారులకు స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ...తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకే సారి రూ 4వేలు పింఛన్‌ను ఇస్తామన్న చంద్రబాబు మాటకు కట్టుబడి అవ్వాతాతలకు వారి ఇళ్ల వద్దే డబ్బులను అందచేస్తున్నారన్నారు. గతంలో ఎన్నికల సమయంలో సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ చేయకుండా వృద్ధుల చావుకు జగన్ కారకుడయ్యాడన్నారు. వాలంటీర్లు లేకపోయినా ఒక్క రోజు ముందుగానే అందచేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. సెప్టెంబర్ 1 ఆదివారం కావడంతో ఇటు వృద్ధులకు అటు ఉద్యోగులకు ఇబ్బందులు కలుగకుండా పింఛన్ దారులకు నగదు అందచేస్తున్నామన్నారు. పింఛన్ల పంపిణీకి విచ్చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే సింధూరరెడ్డి స్థానిక టిడిపి, బిజేపి, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు, టిడిపి నాయకులు జెరిపిటి అంజినప్ప, నిజాం, తుమ్మల మహబూబ్‌బాషా, పీట్ల సుధాకర్, చౌట కిష్ట, సాకివేల శ్రీనివాసులు, లక్ష్మినారాయణరెడ్డి, జౌళి బాబా, అంజిన్‌రెడ్డి, బూదిలి సాంబశివారెడ్డి, ఇద్దే రఘునాథరెడ్డి, వెంకటరంగారెడ్డి, శివారెడ్డి, రామానాయుడు, కరుణాకర్‌రెడ్డి, రామాంజినేయులు, మనోహర్, నారపరరెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, కుమార్ రాయల్, ఎస్ఎంసీ ఛైర్మెన్ శ్రీనివాసులు, చాంద్‌బాష, షబ్బీర్, బిజేపి నాయకులు రంగారెడ్డి, ఆశ్వర్ధప్ప, వీరాంజినేయులు, సురేష్, జనసేన నాయకులు సిసి టివి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో రూ.40వేల పెన్షన్ పంపిణీ

**- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు..**



ఫించన్లను అందిస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి గ్రామంలో ఎర్రిస్వామికి రూ.4వేలు దివ్యాంగ అంజలికి రూ.6వేలు, దీర్ఘ వ్యాధిగ్రస్తులు ఆనంతలక్ష్మి, నిర్మలమ్మలకు రూ.15వేలు చొప్పున ఒకే కుటుంబానికి రూ.40వేలు పెన్షన్‌ను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు లబ్దిదారులకు అందజేశారు. ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ దీనవస్థలో ఉన్న ఒకే కుటుంబానికి భారీగా పెన్షన్ అందజేసి ఆ కుటుంబంలో సంతోషాన్ని చూడడం తనకెంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం కూటమి పాలనలో ఎలాంటి దౌర్జన్యాలకు తావు లేకుండా, అవినీతికి అస్కారం లేకుండా కేవలం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా సాగుతోందని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ పంపిణీకి ముందు శ్రావణ మాసం చివరి శనివారం పవిత్ర రోజున గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజినేయస్వామిని దర్శించుకునే సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కలశాలతో ఘనంగా స్వాగతం ఫలికారు. అనంతరం శ్రీ ఆంజినేయస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలలో ఆర్డీఓ రాణి సుస్మిత, మున్సిపల్ కమీషనర్ వంశీ, హౌసింగ్ అధికారి లోకనాథ్‌చౌదరి, గ్రామ సచివాలయ అధికారులు, టిడిపి నాయకులు మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, మీసేవ బాబు, రంగారెడ్డి, శర్మస్‌వలి, మల్లికార్జున, బోయ మారెప్ప, గోపాల్‌రెడ్డి, వెంకటేశులు, రామాంజినేయులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

**-జిల్లా స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశాం**
**- డివిజనల్, మండలస్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలి**
**- అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలి**
**- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్**



**అనంతపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త బ్యూరో**

భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులంతా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం రాత్రి అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలో వచ్చే 3 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్.డి.ఓ., తహశీల్దార్లు, ఎంపిడిఓలు, క్షేత్రస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె.సి.శివనారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, ఆర్‌డిఓ రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో పరిస్థితి బాగోలేదని సైక్లోన్ నిదానంగా దిశ మారుతోందని జిల్లాలో ఎంత ఎక్కువ వర్షపాతం వచ్చినా ఎదుర్కొనేందుకు అధికారులంతా సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఉన్న ట్యాంకులన్నీ పరిశీలించాలని, ఎక్కడైన ప్రమాదకర పరిస్థితుల్లో ఉంటే వాటిని గురి ంచాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో డివిజన్ స్థాయిలోని అధికారులు, మండల స్థాయి అధికారులు వెంటనే రిపోర్టు చేయాలన్నారు. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తారని జిల్లాలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, ఎక్కడైనా ఇబ ్బందుల వచ్చి అధికారులు అందుబాటులో లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూం ఫోన్ నెం. 8500292992, 8554 220009, 9493188815, 9493188817 లను ప్రజలు ఉపయోగించుకోనేలా చూడాలన్నారు. అలాగే డివిజన్, మండలస్థాయి కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించాలని వారు వెంటనే రిపోర్టు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు ఎక్కడెక్కడ సెలవులు అవసరమవుతుందో ఎంఈఓలు తెలియాజేయాలని ఆదివారం సెలవని, వీలైతే సోమవారం సెలవు ఇవ్వాలన్నారు. హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎక్కడైనా ఇబ్బంది ఉంటే వారికి సెలవు ఇచ్చి ఇంటికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఈబి. దేవి, డిఈఓ వరలక్ష్మి, డిబిఎం ఆనంద్, హెచ్ఎల్‌సి ఎస్ఈ రాజశేఖర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశే నాయక్, హార్టికల్చర్ డిడి నరసింహరావు, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనంతకు జాతీయ స్థాయి క్రికెటర్లు రాక

**- 5వ తేది నుంచి దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్ - అరుదైన అనుభూతినిచ్చే వేడుక ఏసీఏ త్రిమెన్ కమిటీ సభ్యుడు మాంచో ఫెర్రర్**



మీడియాతో మాట్లాడుతున్న మాంచో ఫెర్రర్





**అనంతపురం క్లాక్‌టవర్,ఆగస్టు31,ప్రభాతవార్త**

అనంతపురంలో క్రికెట్ సందడి మొదలైంది.ఈ సారి దిగ్గజ క్రికెటర్లు క్రీడాభిమానులను అలరించేందుకు సిద్దమవుతున్నారు.జాతీయ స్థాయి క్రికెటర్లతో కూడిన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌కు అనంతపురం దేదికకానుంది.అనంతపురం నగర శివారులోని ఆర్డీటీ స్పోర్ట్స్ ఆకాడమీలో 5వ తేది నుంచి 22వ తేది వరకు దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు.మ్యాచ్‌లు వీక్షించేందుకు శనివారం పాస్‌లు జారీ చేయడంతో క్రికెట్ అభిమానులు వేలాదిగా ఆర్డీటీ స్టేడియంకు చేరుకున్నారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు మధ్య దాదాపు 10 వేల పాస్‌లు పంపాణీ చేశారు.

**ఇదొక గొప్ప అవకాశం....**

అనంతపురంలో దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప అవకాశమని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) త్రీమెన్ కమిటీ సభ్యుడు మాంచో ఫెర్రర్ అన్నారు.శనివారం ఆయన పాస్‌ల పంపిణీతో పాటు స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించారు.అనంతరం మాంచో ఫేర్రర్ మీడియాతో మాట్లాడుతూ క్రికెట్ ప్రేమికులకు ఇదోక అరుదైన అనుభూతినిచ్చే వేడుక.అంతర్జాతీయ పోటీల తరువాత జాతీయ క్రీడలకు అత్యంత ప్రధానమైనది దులీప్ ట్రోఫీ అన్నారు.స్పోర్ట్స్ విలేజ్‌లో ఒకే సారి రెండు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నప్పటికి ప్రేక్షకులు తిలకించేందకు ఒక మైదానంలోకి మాత్రమే అనుమతిస్తాము.మి గ్రౌండ్‌లో కూర్చునేందుకు ఏలాంటి సౌకర్యలు లేనందున అక్కడికి ఏవరినీ అనుమతించరు.మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్ జియోలో ప్రత్యక్ష ప్రసారం అవుతాయని వెల్లడించారు.మ్యాచ్‌ల నిర్వహణ కోసం క్రికెట్ అభిమానులు సహకరించాలని కోరారు.మ్యాచ్‌లు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరిస్తే మున్ముందు అనంతపురం జిల్లాకు బీసీసీఐ మరిన్ని మ్యాచ్‌లు కేటాయించేందుకు అవకాశం ఉంటుందని మాంచో ఫెర్రర్ పేర్కొన్నారు.

**భారీ భద్రత.....**

క్రికెట్ మ్యాచ్‌లకు పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.మ్యాచ్ నిర్వహించే సమయంలో స్టేడియం చుట్టూ పక్కల పెద్ద ఎత్తున పోలీసు బలగాల పర్యవేక్షణ ఉంటుందని అనంతపురం రూరల్ డీఎస్పీ ఎం.వి.శివారెడ్డి వెల్లడించారు.స్టేడియం సమీపంలోనే ప్రత్యేకంగా వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు చేశారు.మ్యాచ్‌లు జరిగే రోజున ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు మాత్రమే గ్రౌండ్‌లోకి ప్రవేశం ఉంటుంది.అ తరువాత గేట్లు మూసివేస్తామని తెలిపారు.

# ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్**



బి.యాలేరు సచివాలయం వద్ద మెక్కను నాటుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**రైతు ఈశ్వరయ్య చీని తోటను పరిశీలిస్తూన్న కలెక్టర్,సిబ్బంది**

**ఆత్మకూరు ఆగస్టు 31 ప్రభాతవార్త**

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఆత్మకూరు మండలంలోని బి.యాలేరు గ్రామ సచివాలయం వద్ద మెక్కలు నాటి రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ సచివాలయం మీద నుంచి నీరు వెళ్లేలా ఏర్పాటుచేసిన రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను జాగ్రత్తగా నిర్వహణ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో డ్వామా పిడి,ఎంపిడిఓలు పర్యటించి పనులను పర్యవేక్షించాలన్నారు.రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ వల్ల ఉపయోగాలును తెలుసుకోవాలని,మండలంలో 7 రూట్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌లను ఏర్పాటుచేశారని,ఇలాగే ప్రతి సచివాలయాల వద్ద ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గ్రామ ప్రజలు గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజ్‌లు,ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని కలెక్టరును కోరగా,వాటిని ఏర్పాటు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆధికారులను ఆదేశించారు.వర్షం ద్వారా పడే ప్రతి నీటి బొట్టు భూమిలోకి వెళ్లేలా చూడాలన్నారు.అనంతరం రైతు ఈశ్వరయ్యకు చెందిన చీని పంటను కలెక్టర్ పరిశీలించారు.జిల్లాలో ఎక్కువగా ఉద్యాన పంటలను సాగు చేసేలా చూడాలని,ఉద్యాన పంటల సాగుకు రైతులు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో చిన్నకారులరైతులను వెతకాలని,వారికి ఉద్యాన పంటలు సాగు చేసేలా అవగాహన కలించాలని,గ్రామంలో ఎంత మంది లబ్దిపొందారు,ఇంకా ఎంత మందికి అవకాశం కల్పించాలి అనేది గ్రామంలో గ్రామ సభలు పెట్టి అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు.డ్రాగన్ ఫ్రూట్,చీని,ఇతర పంటలు సాగు చేసేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు.గ్రామంలో ఉద్యాన పంటలు సాగు చేయుటకు 15 మంది రైతులు ముందుకు వచ్చారని అధికారులు కలెక్టర్‌కు తెలుపగా అర్హులందరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటలు సాగు చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు.టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్‌అసిస్టెంట్‌లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి,తహశీల్దార్ లక్ష్మానాయక్,ఎంపిడిఓ శివశంకర్, ఏపిడి అనురాధ,సర్పంచ్ రేణుకమ్మ,ఏపిఓ విజయకుమార్,టెక్నికల్ అసిస్టెంట్లు ఈశ్వరమ్మ,పుష్పాంజిలి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నెల రోజులుగా పోస్టింగుల కోసం టీచర్ల ఎదురుచూపులు..!

**- జూలై 31న సమగ్రశిక్ష కార్యాలయం నుంచి రీఫ్యాట్రేషన్**
**- ఆగస్టు 1న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రిపోర్టు చేసుకున్న టీచర్లు**
**- ఉదయం నుంచి సాయంత్రం వరకు చెట్లు కింద కూర్చోని వెళ్తున్న వైనం**
**- కలెక్టర్‌కు ఫైల్ పంపించామని చెబుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిణి**

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**

ఫారిన్ సర్వీసు నుంచి మాతృశాఖకు రీఫ్యాట్రేషన్ అయిన ఉద్యోగులు, టీచర్లకు ఒకటి, రెండు రోజుల్లో పోస్టింగులు ఇస్తారు. కానీ సమగ్రశిక్ష నుంచి నెల క్రితం జిల్లా విద్యాశాఖకు రీప్యాట్రేషన్ అయిన ఏడు మంది టీచర్లు పోస్టింగులు కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. పోస్టింగులు ఇచ్చే ఫైల్‌ను జిల్లా కలెక్టర్ పంపించామని జిల్లా విద్యాశాఖ అధికారిణి చెబుతుండటం గమనార్హం.

అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయంలో ఫారీన్ సర్వీస్ కింద ఏఎంవోగా చంద్రశేఖర్‌రెడ్డి, జీసీడీవోగా మహేశ్వరి, అసిస్టెంట్ ఏఎంవోలుగా మాధవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ అలెస్కోగా గోవిందురెడ్డి, అసిస్టెంట్ సిఎంవోగా గోపాల్ కృష్ణ, ఏఎస్‌వోగా రాం ప్రసాద్‌రెడ్డి పనిచేస్తున్నారు. వీరితో పాటు క్లర్కులు జీలాన్, గాయత్రిలను మాతృశాఖ (జిల్లా విద్యాశాఖ)కు రీఫ్యాట్రేషన్ చేస్తూ జిల్లా కలెక్టర్ జూలై 31న ఉత్తర్వులు జారీ చేశారు. అదే ఐదు మంది టీచర్లు, ఇద్దరు క్లర్కులు మరుసటి రోజు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రిపోర్టు చేసుకున్నారు. ఏఎంవో, అసిస్టెంట్ సిఎంవోలను మాత్రం వారి స్థానాల్లో కొత్త వాళ్లు వచ్చేంత వరకు తాత్కాలికంగా పనిచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. క్లర్కులను జిల్లా విద్యాశాఖ అధికారిణి డీపీసీ హోదాలోనే రీప్యాట్రేషన్ చేయాలి. కానీ క్లర్కులను కూడా జిల్లా కలెక్టర్‌తో రీప్యాట్రేషన్ చేయించడం గమనార్హం. రెండు, మూడు రోజులకు రీప్యాట్రేషన్ అయి రిపోర్టు చేస్తున్న టీచర్లు, క్లర్కులతో వారికి ఎక్కడ పోస్టింగ్‌లు కావాలో, ఎక్కడ నుంచి వచ్చారోనని లెటర్లు రాయించుకోవడం జరిగింది. క్లర్కులతో పాటు టీచర్లకు జిల్లా విద్యాశాఖ అధికారిణి పోస్టింగులు ఇవ్వాల్సివుంది. కానీ పోస్టింగులు కావాలనే జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపించడం జరిగిందని తెలిసింది. ఆ తర్వాత రెండు, మూడు రోజులకు క్లర్కులకు జిల్లా విద్యాశాఖ అధికారిణి పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. కానీ ఆ ఏడు మంది టీచర్లకు మాత్రం ఎలాంటి పోస్టింగులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. నెల రోజులుగా టీచర్లు ఉదయం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చి అక్కడ అటెండెన్స్‌లో సంతకాలు చేసి సాయంత్రం వరకు చెట్లు కిందనే కూర్చోని ఇంటికి వెళ్ళిపోతున్నారు. అలా నెల రోజులుగా విద్యార్థులకు సబ్జెక్టు బోధించే టీచర్లు పోస్టింగులు కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. కానీ జిల్లా విద్యాశాఖ అధికారిణి మాత్రం నెల రోజులు అయినా కూడా పోస్టింగ్‌ల ఫైల్‌ను జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరిగిందని చెబుతుండటం గమనార్హం. దీనిని బట్టి చూస్తే జిల్లా విద్యాశాఖ అధికారిణి కావాలనే జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపిచడాన్ని పలువురు జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష కార్యాలయాల ఉద్యోగులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తప్పు బడుతున్నారు.





**ఆ ఏడు మంది టీచర్లకు ఆగస్టు నెల జీతాలు ఎవరిస్తారు?**

సమగ్రశిక్ష నుంచి జిల్లా విద్యాశాఖకు రీప్యాట్రేషన్ అయిన ఏడు మంది టీచర్లకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా నెల రోజులు జిల్లా విద్యాశాఖ అధికారిణి కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐదు మంది టీచర్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో, ఇద్దరు టీచర్లు సమగ్రశిక్ష కార్యాలయంలో ప్రతి రోజు సంతకాలు చేస్తున్నప్పటికీ వీరికి ఆగస్టు నెల జీతం ఎక్కడ నుంచి ఎవరిస్తారోనన్నది ప్రశ్నార్థకంగా మారింది. గత కొన్నేళ్లుగా సమగ్రశిక్ష (ఎస్ఎస్ఏ) నుంచి విద్యాశాఖకు రీప్యాట్రేషన్ అయిన టీచర్లకు ఒకటి, రెండు రోజుల్లో పోస్టింగులు ఇవ్వడం వలన ఇలాంటి పరిస్థితి ఎప్పుడు రాలేదు. ప్రస్తుత జిల్లా విద్యాశాఖ అధికారిణి నిర్లక్ష్యం వలన ఈ సమస్య వచ్చింది. ఈ ఏడు మంది టీచర్లు ఏ డిడివో కింద నమోదు కాకపోవడం వలన వీరికి ఆగస్టు నెల జీతం సెప్టెంబర్ 1వ తేదీ జమ అయ్యే అవకాశం లేనేలేదు. మరీ వీరికి పోస్టింగులు, జీతం ఎప్పుడోస్తారో అన్నది జిల్లా విద్యాశాఖ అధికారిణికే తెలియాలి.

**జిల్లా విద్యాశాఖ బి.వరలక్ష్మి వివరణ :**

సమగ్రశిక్ష నుంచి మాతృశాఖకు రీప్యాట్రేషన్ అయిన ఏడు మంది టీచర్లకు పోస్టింగ్‌లు ఇచ్చే ఫైల్‌ను జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారిణి బి.వరలక్ష్మి నాలుగు రోజులు క్రితం తన కార్యాలయంలోనే ఏసీ, ఇద్దరు సూపరింటెండెంట్లు, ఒక క్లర్క్, ఒక రీప్యాట్రేషన్ అయిన టీచర్ సమక్షంలో వార్త విలేఖరికి చెప్పడం జరిగింది.

# టోల్‌గేట్‌లో లారీ యజమానులు ధర్నా

**- మంత్రి ఆదేశాలతో టోల్‌ఫీజులు తగ్గింపు**



టోట్‌గేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న లారీ యజమానులు



టోల్‌గేట్ యాజమాన్యంతో మాట్లాడుతున్న మంత్రి సవిత

**లేపాక్షి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండలంలోని చోళసముద్రం టోల్‌ప్లాజాలో వాహనాలకు సంబంధించి రుసుమును అధికం చేశారని నిరసిస్తూ లారీ యజమానులు, కార్మికులు టోల్‌గేట్ వద్ద లారీలను రహదారికి అడ్డు పెట్టి శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ యజమానులు మాట్లాడుతూ ప్రస్తుతం డీజిల్‌తో పాటు ట్యాక్స్‌లు కూడా అనూహ్య రీతిలో పెరిగాయని ప్రస్తుతం వాటికి తోడు టోల్‌ఫీజులు కూడా పెరగడంతో తమకు భరించడం తడిసి మోపడవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు రెండు గంటల పాటు లారీ యజమానులు నిరసన వ్యక్తం చేశారు. చిలమత్తూరు పర్యటనకు విచ్చేసిన మంత్రి సవితమ్మ విషయం తెలుసుకుని టోల్‌గేట్ వద్దకు చేరుకుని జాతీయ రహదారి టోల్ నిర్వాహకులతో చర్చించి టోల్ ఫీజులు తగ్గే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు లారీ యజమానులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి

**- లబ్దిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్**



**లబ్దిదారులకు పింఛన్‌ను పంపిణీ చేస్తూన్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్,అధికారులు**

**ఆత్మకూరు ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బి.యాలేరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ లబ్దిదారులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంచి లక్ష్యంతో పెన్షన్లును పంపిణీ చేస్తుందన్నారు.ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలును అందించే బాధ్యత ఉద్యోగులు తీసుకోవాలని కోరారు.పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వంద శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. లబ్దిదారులను అధికారులు ఇంటికి వచ్చి పింఛన్‌లు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న,డ్వామా పిడి వేణుగోపాలరెడ్డి,తహశీల్దార్ లక్ష్మానాయక్,ఎంపిడిఓ శివశంకర్,ఏపిడి అనురాధ,సర్పంచ్ రేణుకమ్మ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల అనుమతులు సులభతరం చేసేందుకు ప్రత్యేక పోర్టల్

**- జిల్లా ఎస్పి వి.రత్న**

4►

02ATP27_02ATP27.qxd 31-08-2024 PM 10:39 Page 1



## ఫించన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ



ఫించన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ...

**డి.హీరేహాళ్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**
ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పంపిణీ చేశారు. శనివారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని మురడి గ్రామంలో ఎంపిటిసి గంగాధర, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, మండల బూత్‌లెవెల్ కన్వీనర్ కాదలూరు మోహన్‌రెడ్డి, తెదేపా నాయకులు వెంకటరెడ్డి తదితరులతో కలిసి ఆయన లబ్దిదారులకు ఫించన్లను అందజేశారు. అనంతరం విద్యార్థులకు యూనిఫారంలు పంపిణీ చేసి విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన చేస్తూ వారి బంగారి భవిష్యత్తుకు బాటలు వేయాలని,నేటి బాలలే రేపటి పౌరులని, ఇది ప్రతిఒక్కరూ దృష్టిలో ఉంచుకొని బాల బాలికలన్న వ్యత్యాసం చూపకుండా చదివించాలని ఆయన సూచించారు.

## ఆంజినేయస్వామి పూజలు నిర్వహించిన హనుమంతరెడ్డి..



పూజలు నిర్వహిస్తున్న మండల కన్వీనర్ హనుమంతరెడ్డి

**డి.హీరేహాళ్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని జాజరకల్లు గ్రామ పరిధిలో ఉన్న ఆంజినేయస్వామి ఆలయంలో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గోవిందా, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండండి....తహసీల్దార్

**డి.హీరేహాళ్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉన్న అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు తగు సూచనలు చేయాలని, అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వం సిబ్బంది సిద్దంగా ఉండాలని ఆదేశించినట్లు తెలిపారన్నారు. మ్యాన్ హాల్, కరెంటు తీగలు తెగిపడే ప్రమాదాల జరగకుండా చూడాలని ఆదేశించారన్నారు. అన్ని శాఖలు అలెర్ట్‌గా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవు ప్రకటించాలని, పొంగే వాగులు, వంకలు వద్ద హెచ్చరింక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని తెలిపారు. భారీ వర్షాలు పడే ప్రాంతాల ప్రజల మొబైల్స్‌కు మెసేజ్ ద్వారా అలెర్ట్ పంపాలని తెలిపారు.

## పదవీవిరమణ చేసిన పిహెచ్‌యన్ లక్ష్మీదేవికి ఘనంగా సన్మానం

**బెళుగుప్ప ఆగస్ట్ 31 ప్రభాతవార్త,**



సన్మానం చేస్తున్న దృశ్యం

మండల పరిదిలోని శ్రీరంగపురంలో పిహెచ్‌యన్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీదేవి రిటైర్డ్‌మెంట్ కావడంతో శ్రీరంగపురం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రశిబ్బంది పదవీవిరమణ పొందిన లక్ష్మీదేవికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం డాక్టర్ లోకేష్ అధ్యక్షతన జరిగిన సన్మానకార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సేవలందించిన లక్ష్మీదేవికి దుస్సాలువాతో సత్కరించి పదవివిరమణ అన్నది ప్రతి ఒక్కరికి సహజమేనని అన్నారు.పదవీ కాలంలో తోటి ఉద్యోగులతో పనిచేసుకొంటు విధులు నిర్వహించిన వారికి పదవీవిరమణ అన్నాది భాదాకరంగా వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుషికేశ,డాక్టర్ కార్థీక్‌కుమార్‌రెడ్డి, ప్రియాంక, యంపిహెచ్‌ఈఓలు జాఫర్, విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ వెంకటరమణ, వసంత, శివాంజలి, విజయ్‌కుమార్‌నాయక్, చిట్టి, జానీ, సర్పంచ్ రామిరెడ్డి, అశావర్కర్‌లు, ఏయన్‌యంలు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 94.49 శాతం ఫెన్షన్‌ల పంపిణీ

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 31 ప్రభాతవార్త,**



ఫెన్షన్లు పంపిణీలో ఎంపిడీఓ దాసానాయక్

మండల వ్యాప్తంగా శనివారం యన్‌టిఆర్ బరోసా ఫెన్షన్‌లు ఉదయం 6 గంటలనుండి లబ్ధిదారులకు స్పెషల్ అఫీసర్‌ల పర్యావేక్షణలో సచివాలయ ఉద్యోగులు ఇతర శాకల అధికారులు ఫెన్షన్‌ల పంపిణీలో 94.49 శాతం ఫెన్షన్‌లు పంపిణీ చేసినట్టు ఎంపిడీఓ దాసానాయక్ తెలిపారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీ

**లేపాక్షి, ఆగస్టు 31 ప్రభాతవార్త**



పెన్షన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం తెల్లవారుజామున 5 గంటల నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెన్షనర్ల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ల మొత్తాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, డైరీ శ్రీరామప్ప, డిష్ మంజు, గోవిందు, నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవో పేతంగా ఆభయాంజినేయస్వామి రథోత్సవం

### ఆభయాంజినేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కాలవ

వట్టణంలోని మొలకాల్మూరు రోడ్డులో ఉన్న శ్రీ ఆభయాంజినేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం చివరి శనివారం స్వామివారి రథోత్సవాన్ని వైభవో పేతంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, వస్త్రఅలంకరణ, పుష్ప అలంకరణ, ఆకుపూజ, కుంకుమార్చన, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం స్వామివారి బ్రహ్మరథోత్సవానికి అర్చకులు రథాంగ హోమం, భలిహరణ తదితర పూజలు చేపట్టి రథాన్ని సర్వసుందరంగా పుష్పాలతో అలంకరించారు. ఆభయాంజినేయస్వామి ఉత్సవ వినరగహాన్ని రథోత్సవంలో ఉంచి ఆలయం వద్ద నుండి మొలకాల్మూరు రోడ్డు మీదుగా తేరుబజార్ నుండి వినాయక సర్కిల్ వరకు మేళతాళాలు, డప్పులతో లాగారు. అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం సాయంకాలం నాలుగు గంటలకు వినాయక సర్కిల్ నుండి బళ్ళారి రోడ్డు మీదుగా బొడ్డరాయి వరకు రథాన్ని లాగారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివవాసులు స్వామివారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్బంగా వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## తిమ్మప్పకొండలో అన్నదాన కార్యక్రమం చేసిన కాపు రామచంద్రారెడ్డి



అన్నదానం చేస్తున్న కాపు రామచంద్రారెడ్డి

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 31 ప్రభాతవార్త,**
మండలంలోని బొమ్మగానిపల్లి దగ్గరవున్న తిమ్మప్పకొండలో శ్రవణమాసం చివరి శనివారం కావడంతో రాయదుర్గం మాజి యంయల్‌ఎ కాపు రామచంద్రారెడ్డి భార్య కాపు భారతి దంపతులు తిమ్మప్పస్వామిని దర్శించికోడానికి వచ్చిన భక్తులకు అన్నదాక కార్యక్రమం నిర్వహించి భక్తులకు తానే స్వయంగా అన్నం వడ్డించారు.

## తొలి రోజు ఫించన్ల పంపిణీ 95శాతం పూర్తి... ప్రత్యేక అధికారిని కరుణాకుమారీ

**రాయదుర్గం రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



విలేఖర్లతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారిని కరుణాకుమారీ

రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో తొలిరోజు ఫించన్ల పంపిణీ 95శాతం పూర్తి చేసినట్లు ఫించన్ల ప్రత్యేక అధికారిని కరుణాకుమారీ తెలిపారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఫించన్ల పంపిణీ పర్యావేక్షణలో బాగంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెబంర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఆగస్టు నెల 31వ తేదీ శనివారం నాడే ఒక్కరోజు ముందుగా ఫించన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఈ రోజు అన్ని గ్రామపంచాయితీలు మరియు మున్సిపాలిటిపరిధిలో అత్యంతవేగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లబ్దిదారులకు ఫించన్ల పంపిణీ చేయడంలో శ్రద్ద వహించి అధికారుల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రాయదుర్గం మండల పరిధిలోని రేకులకుంట గ్రామంలో ఉదయం 5.30గంటల నుండి పంపిణీ ప్రారంభించి ఉదయం 6గంటలకే వంద శాతం ఫించన్ల పంపిణీ కార్యక్రమం చేశామని ఆమె పేర్కొన్నారు.

## సామిజిక ఫెన్సన్ల పంపిణీ



ఫించన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**డి.హీరేహాళ్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందే ఫించన్ల పంపిణీ లో భాగంగా శనివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, సచివాలయం ఉద్యోగిని,తెదేపా మాజీ మండల కన్వీనర్ మాకిసి వెంకటేశులు, నల్లయ్య పోలవరం, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో కలిసి లబ్దిదారులకు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసివార్డు ప్రజలు ఖాసీంపీరా తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3న బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

**కళ్యాణదుర్గం, ఆగస్టు 31 ప్రభాతవార్త**
రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్,పీడప్, డిఆర్‌డిఏసంస్థల సంయుక్త అధ్వర్యంలో సెప్టెంబర్ 3వ తేదిన కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి అనంద్ రాజ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమంలో జరీకాట్, ఈ-సర్వీసెస్, నవభారత్, ఈనాడు, ఫ్లిఫ్‌కార్ట్ తదితర సంస్థల ప్రతినిదులు జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పదవ తరగతి, ఐటిఐ, డిగ్రీ పాస్-ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని ఉపాధి, ఉద్యోగావకాశాలను అందుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు. అభ్యర్థులు ధరఖాస్తుతో పాటు విద్యార్హతల సర్టిఫికేట్లు, అధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకురావాలని విజ్ఞప్తి చేసారు. మరిని ్న వివరాలకు సెల్ నెంబర్ :9010965230ను సంప్రతించాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్లపై రేసింగ్ చేస్తే చర్యలు

### - హిందూపురం డిఎస్‌పి మహేష్

**హిందూపురం టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**



కౌన్సిలింగ్ ఇస్తున్న డిఎస్‌పి

రోడ్లపై రేసింగ్‌లు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి మహేష్ శనివారం హిందూపురం రెండవ పట్టణ పోలీసుస్టేషన్‌లో యువకులకు కౌన్సిలింగ్‌ఇచ్చారు. హిందూపురంపట్టణంలోనిప్రధాన వీధుల్లో యువకులు ద్విచక్రవాహనాలపై విన్యాసాలతో వికృత చేష్టలు చేయడంపై డిఎస్‌పి స్పందిస్తూ విన్యాసాలు చేసే వారి వివరాలు సోషల్ మీడియాలో సేకరించి స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఇక మీదట రోడ్లపై విన్యాసాలు చేయడం ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు నడపడం వికృత చేష్టలకు పాల్పడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**హిందూపురం టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**



అన్నదానం చేస్తున్న దృశ్యం

లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ జన్మదినం పురస్కరించుకుని హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలోని రూపశ్రీ వృద్ధాశ్రమంలో శనివారం ఆయన సన్నిహితులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వృద్ధాశ్రమంలో కేట్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సడ్లపల్లి వెంకటేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, పాల్గొన్నారు.

## నారాయణ అలంకరణలో శ్రీవెంకటరమణస్వామి

**హిందూపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీపేటా వెంకటరమణస్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకుని నారాయణ అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి సూచనలతో పాఠశాలను చక్కగా తీర్చిదిద్దాం

### - మహాత్మాజ్యోతిబా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుందర్‌రాజు



మహాత్మాజ్యోతిబా గురుకుల పాఠశాల ముఖద్వారం

**లేపాక్షి, ఆగస్టు 31 ప్రభాతవార్త**
మండల కేంద్రానికి సమీపంలోని గురుకుల పాఠశాలను మంత్రి సవితమ్మ సూచనల మేరకు చర్కగా తీర్చిదిద్దామని ప్రిన్సిపాల్ సుందర్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. తాను జూన్9వతేదీన గురుకుల పాఠశాల ప్రధానాచార్యులుగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ 27వతేదీన పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆ సమయంలో మంత్రి తమకు పలు సూచనలు సలహాలు అందచేశారన్నారు. ఈ మేరకు మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధవహించి మరుగుదొడ్లను శుభ్రంచేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మరగుదొడ్ల గదుల్లో విద్యుత్ సౌకర్యాం ఏర్పాటు చేశామన్నారు. వసతి గృహంలో విద్యార్థులు దుస్తులను ఆరవేయడానికి మేడపై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాగునీటికొళాయిలు వున్నప్రదేశాన్ని పరిశుభ్రం చేశామన్నారు. భోజనసమయంలో భోజనానికిఅవసరమైన బియ్యాన్నిశుభ్రం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థి వసతి గృహంలో కొన్ని గదుల్లో ఏర్పాటుచేశామని మరికొన్నిగదుల్లో ఫ్యాన్లనుగోడలకు అమర్చడం జరిగిందన్నారు.సీజనల్‌వ్యాధులను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు విద్యార్థులకు వైద్య పరీక్షలు అందిస్తున్నామని ప్రిన్సిపాల్‌సుందర్‌రాజు ఒకప్రకటనలో తెలిపారు.

## మార్కెట్‌యార్డుచైర్మన్ పదవి కేటాయించాలని సిఎంకు వినతి

**గుత్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మార్కెట్‌యార్డుచైర్మన్ నామినేటెడ్ పదవిని నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేస్తున్న తనకు కేటాయించాలని నడిపేని సూర్యచంద్ర అలియాస్ కరిడికొండ సూరి శనివారం ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవనంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందచేశారు. బసినేపల్లి సింగిల్‌విండో చైర్మన్‌గా రైతులకు చేసిన సేవలను గుర్తించి 20 సంవత్సరాలుగా పార్టీ కోసం శ్రమించిన తనకు నామినేటెడ్ పదవి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని కరిడికొండ సూరి ప్రభాతవార్తకు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో చంద్రదండు వ్యవస్థాపక అధ్యక్షులు ప్రకాష్‌నాయుడు, తెలుగుయువత కన్వీనర్ సుధాకర్‌నాయుడు, మాజీ సర్పంచు సత్య, జిఎం బాష, వెంకటేష్, తదితరులు వున్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు...

**పెనుకొండ ఆగస్టు 31 ప్రభాతవార్త:**
పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో పాటు మరికొద్ది రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించడంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జ్ ఆర్డీఓవెంకటశివరామిరెడ్డి ఒప్రకటనలో తెలిపారు.జిల్లాకలెక్టర్‌ఆదేశాల మేరకు కంట్రోల్‌రూములు ఏర్పాటుచేయడమైనదన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో వర్షాలకు ఎలాంటి నష్టంవాటిల్లిన కంట్రోల్‌రూమ్‌కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. డివిజన్ పరిధిలో నష్టపోయిన పంటలు ఇళ్లు వంటి విషయాన్ని వెంటనే కంట్రోల్‌రూమ్‌కు తెలియజేయాలన్నారు. కంట్రోల్‌రూమ్ మొబైల్‌నెంబర్ 9059417612కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు సమాచారం అందజేయవచ్చుఅన్నారు. సేవలు24గంటలుఅందుబాటులో ఉంటాయన్నారు.

## శ్రావణ మాసం ఆఖరి శనివారం అన్నదానం

**కణేకల్లు, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



చిన్న నాగుల కట్ట వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మండల కేంద్రం ఉరవ కొండ రోడ్డులో వెలసిన శ్రీ చిన్న నాగుల దేవాలయం నందు శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ఉరవకొండ రోడ్డు యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రాయదుర్గం మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ ఉషారాణి జయరాంరెడ్డి దంపతులు, ఉరవకొండ ఎర్రిస్వామి వీరి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉరవకొండ రోడ్డు దేవాలయ నిర్వాహక యువకులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రావణమాసం ఆఖరి శనివారం రోజున శ్రీ చిన్న నాగులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేయుట ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇందులో భాగంగానే శనివారం రోజున శ్రీ నాగుల స్వాములకు గంగపూజ, పంచామృత అభిషేకాలు, అష్టోత్తరాలు, మంత్రపుష్పం తదితర పూజలు విజ్జి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## జంబుగుంపుల గ్రామంలో పెన్షన్ల పంపిణీ

**కుందుర్పి, అగస్టు 31 ప్రభాతవార్త**



సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ ధనుంజయ

మండల పరిదిలోని జంబుగుంపుల గ్రామంలో కుందుర్పి టిడిపి మండల కన్వీనర్ ధనుంజయ అధ్వర్యంలో పేదలకు పెన్షన్లను పంపిణీ చేసారు. శనివారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అర్హులైన పేదలందరికీ సామాజిక పెన్షన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ పెన్షన్ పంపిణీలో కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పెంచిన పెన్షన్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ నాయకులు హనుమంతరాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ బొమ్మలింగ, మైనార్టీ నాయకులు జిలాన్‌బాష, శ్రీరాములు, రమేష్ పాల్గొన్నారు.

## బోరంపల్లి బీసీ కాలనీలో వాల్మీకి విగ్రహ ఏర్పాటు విజ్ఞప్తి...

### - ఎమ్మెల్యే సురేంద్రబాబుకు వినతిపత్రం అందజేత...

**కళ్యాణదుర్గం రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం.

బోరంపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబుకు వాల్మీకి కమిటి సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మూడు మాసాలలో విగ్రహం ఏర్పాటుకు తనవంతుగా కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీసేవాబాబు, ఒలప్ప గారి మారెప్ప, ఎర్రిస్వామి, రామాంజినేయులు, కట్టు మల్లికార్జున, మెకానిక్ నారాయణ, తలారి వన్నూరుస్వామి, గ్రామ సోదరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలకు విరాళం వితరణ - బండి

**డి.హీరేహాళ్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



విరాళం అందిస్తున్న నాయకుల బండి కృష్టప్ప

రాయదుర్గం పట్టణం రాజీవ్ గాంధీ కాలనీలోని గజానన భక్తి ఉండాలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక ఉత్సవాలకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి కృష్టప్ప విరాళం అందించారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని ఆయన నివాసంలో గజానన భక్తి మండలి సభ్యులు తెలుసుకొని 25వ వార్షికోత్సవం వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించి అందుకు విరాళం ఇవ్వాలని కోరారు. అందుకు సమ్మతించిన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అద్యక్షులు వాల్మీకి యూత్ హరీష్ కుమార్, కుటుంబ సభ్యులతో కలిసి రూ.5,100లు విరాళాం అందించి స్వామి వారు ఉత్సవాలు రాజకీయ, కులమతాలకతీతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. వినాయకఉత్సవాల సందర్భంగా ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా భక్తిశ్రద్దలతో స్వామివారి ఉత్సవాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన గజానన భక్త మండ సభ్యులకు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**డి.హీరేహాళ్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో సీజనల్ వ్యాధులను అరికట్ట వచ్చని నాగలాపురం వైద్యాధికారి డా. జస్వంత్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్‌లు పేర్కొన్నారు. శనివారం డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో వారు సిబ్బందితో కలిసి ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహిం చారు. నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫ్రిడ్జ్‌లు, పూలకుడిలు, టైర్లు, కొబ్బరి చిప్పలతో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వచ్చే ప్రమాదం ఉందన్నారు. వీటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు కలిపించినప్పుడు ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా సమీప ఆసుపత్రిలో చూపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఓ ఖాదర్, ఎఎన్‌ఎం పుష్పవతి, ఎంఎల్‌హెచ్‌పి మారుతి, ఆశాలు ఎర్రమ్మ, రాధిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాడిమాను ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం పూజలు

**గోరంట్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త**
మండలంలోని బూదిలి గ్రామంలో వెలసిన కాడిమాను ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణశనివారం పురస్కరించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కంతంనశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. నార్సింపల్లి పంచాయతీ ఎర్రబల్లికి చెందిన ఆదర్శ రైతు పద్మనాభరెడ్డి కుమారుడు మంజునాథ్‌రెడ్డి కుటుంబసభ్యులు తమవంతుగా పూజలకు సహాయ అందిస్తూ వేడుకల్లో పాల్గొన్నారు.

# పండుగలా ఫింఛన్ల పంపిణీ

**- మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,టిడిపి నాయకులు**



అక్కంపల్లిలో ఫింఛన్‌దారులకు పెన్షన్ పంపణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,ఆగస్టు31ప్రభాతవార్త:**

అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ లోని ఫింఛన్‌దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితో కలసి ఇంటీంటీకి వెళ్లి ఫింఛన్‌ను పండుగలాగా నిర్వహించి పంపిణీ చేయడం జరిగిందని మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, టిడిపి నాయకుల్లు అంజన రెడ్డి,మస్తాన్,వెంకటేష్ నాయక్ తెలిపారు. అక్కంపల్లిలో 502 పించన్లు ఉండగా అందులో వివిధ ఆనారోగ్యలతో మంచానికి పరిమితమైన ముగురు ఉండగా ఒక్కోరికి రూ.15వేలు మంజూరు కావడంతో మంజూరైన అమౌంట్‌ను వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# సకాలంలో ఫింఛన్ పంపిణీ చేశాం

**- పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా.**

**అనంతపురం రూరల్,ఆగస్టు31ప్రభాతవార్త**



ఫింఛన్‌దారులకు పెన్షన్ అందజేస్తున్న కార్యదర్శి యు.హిదయతుల్లా

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి, కురు కుంట, కామారు పల్లి, చిన్నంపల్లి పంచాయితీలోని ఫింఛన్ దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది తోను, స్థానిక నాయకులతో కలసి ఇంటీంటీకి వెళ్లి ఫింఛన్‌ను సకాలంలో ఫింఛన్‌దారులకు పంపిణీ చేయడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలిపారు.కక్కలపల్లి పంచాయితీలో 573 పించన్లు ఉండగా అందులో వివిధ ఆనారోగ్యలతో మంచానికి పరిమితమైన 6 మంది ఫింఛన్ దారులకు ఒక్కోరికి రూ.15వేలు మంజూరు కావడంతో మంజూరైన అమౌంట్‌ను వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.అదే విధంగా కురుకుంటలో 551 ఫింఛన్లు ఉండగా 6 మందికి రూ.15వేలు,ఫింఛన్లు,కామారుపల్లి,చిన్నంపల్లి పంచాయితీ కలిపి 508 ఉండగా 6 మందికి రూ.15వేలు ఫింఛన్లు మంజూరు కావడంతో ఫింఛన్‌దారులందరికి పంపిణీ చేయడం జరిగిందని ఆ గ్రామాల పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలియజేశారు.

# పండుగలా ఫింఛన్ల పంపిణీ నిర్వహించాం

**- పాముురాయి టిడిపి నాయకులు.**



పాముురాయిలో ఫింఛన్‌దారులకు పెన్షన్ పంపణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,ఆగస్టు31ప్రభాతవార్త:**

అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయితీ పాముురాయి లోని ఫింఛన్‌దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితో కలసి ఇంటీంటీకి వెళ్లి ఫింఛన్‌ను పండుగ లాగా నిర్వహించి పంపిణీ చేయడం జరిగిందని టిడిపి నాయకులు రఘు, రాయల్ విశ్వనాథ్, శ్రీనివాసులు,బాబు,సుబ్బారావు,హరి,కిరణ్,సతీష్, రాంబాబు తెలిపారు. పంచాయితీలో 524 పించన్లు ఉండగా అందులో వివిధ ఆనారోగ్యలతో మంచానికి పరిమితమైన ఐదు మంది ఉండిగా అందులో పాముురాయిలో2 ఉండగా వారికి ఒక్కోరికి రూ.15వేలు మంజూరు కావడంతో మంజూరైన అమౌంట్‌ను వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# అంజినేయస్వామి దేవాలయంలో అన్నదానం



కృష్ణంరెడ్డిపల్లి అంజినేయస్వామి దేవాలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,ఆగస్టు 31 ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం కృష్ణంరెడ్డిల్లి నెట్టికంటీ అంజినేయస్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్బంగా గ్రామ పెద్దలు,భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇటుకలపల్లి సిఐ హేమంత్ కుమార్ హజరై అన్నదానం చేశారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరు ఐకమత్యంగా భక్తిశ్రద్దలతో పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఎంతో సంతోష మన్నారు. ఇలాంటీ సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఇలాంటీ వాటీకి మా సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.అనంతరం భక్తులకు అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నగేష్, పోలేరయ్య,మారుతిప్రసాద్,తిరుపతయ్య,రామాంజనేయులు, తిరుపాలు, అనంతయ్య,పోలన్న,రమేష్,గణేష్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా ఫింఛన్ల పంపిణీ చేశాం

**- రాచానపల్లి పంచాయితీ టిడిపి నాయకులు.**

**అనంతపురం రూరల్,ఆగస్టు31ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్, వివిధ కాలనీలోని ఫింఛన్‌దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితో కలసి ఇంటీంటీకి వెళ్లి ఫింఛన్‌ను పండుగలాగా పంపిణీ చేశామని ఎంపిటిసి కృష్టారెడ్డి, టిడిపి నాయకులు అల్లీఫిరా,బద్దెల మంజునాథ్,బిల్లానాగరాజు, పుత్తాఎర్రిస్వామి, బుల్లెట్‌రఫి, గోపాల్,ఓబుళపతి, వీరేష్,డీలర్లు కుల్లాయిబాబు,పసల ఆదినారాయణ తెలిపారు. రాచానపల్లిలో 786 పించన్లు ఉండగా ఫింఛన్‌దారులందరికి మంజూరైన అమౌంట్‌ను పంపిణీ చేయడం జరిగిందన్నారు.



రాచానపల్లి పంచాయితీలో ఫింఛన్‌దారులకు పెన్షన్ పంపణీ చేస్తున్న దృశ్యం.

# ప్రజలకు అండగా చంద్రబాబునాయుడు ప్రభుత్వం

**- టిడిపి నేతలు బొల్లు శ్రీనివాసరెడ్డి, ముసలిరెడ్డి వెల్లడి**



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్న బొల్లు శ్రీనివాసరెడ్డి.

**పామిడి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చటమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు సారాధ్యంలో ఏర్పాటైన ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని టిడిపి నేతలు బొల్లు శ్రీనివాసరెడ్డి, ముసలిరెడ్డి పేర్కొన్నారు. అధికారులు ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో కలిసి సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావటంతో ఒకరోజు ముందుగానే శనివారం ఇంటి వద్దకే వెళ్ళి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఈనేపద్యంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపాలన్నదే ఆయన ముఖ్యఉద్దేశ్యం అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అంటూ మేము చెప్పామంటే చేసి చూపిస్తామని ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీనే అందుకు నిదర్శనం అని బొల్లు శ్రీనివాసరెడ్డి, ముసలిరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వేప చెట్టుకు కారుతున్న కల్లు

**- ఆసక్తిగా తిలకించిన ప్రజలు.. పూజలు చేపట్టిన కార్యాలయ సిబ్బంది**



వేప చెట్టుకు కల్లు కారుతున్న దృశ్యం

**పామిడి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

ఈత చెట్టుకో.. తాటి చెట్టుకో కల్లు కారటం సహజమే కానీ వేప చెట్టుకు కల్లు దారలు దారలుగా కారుతుండటం అద్భుతమే.. పామిడి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం వేప చెట్టుకు కల్లు కారుతున్న అద్భుతమైన దృశ్యాన్ని తిలకించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తుండటం అక్కడి కార్యాలయ సిబ్బంది కల్లు కారుతున్న వేప చెట్టుకు పూజలు చేపట్టడం ఆసక్తికరంగా మారింది. వేప చెట్టు మద్య బాగాన రంధ్రం పడి కల్లు కారుతుండటం ఎక్కడా కనపడని వింత అని అక్కడ అరుదైన సంఘటనను తిలకించేందుకు వచ్చిన ప్రజలు వాఖ్యానిస్తుండటం గమనార్హం. వేప కల్లు ఆరోగ్యానికి మంచిదని అనేక రోగాలు నయం అవుతాయని కళ్ళ సమస్యలు పరిష్కారం అవుతాయని చర్చించుకుంటున్న ప్రజలు ఇలాంటి వింత సంఘటనను ఎప్పుడూ చూడలేదని చెప్పుకుంటుండటం చర్చానీయాంశంగా మారింది.

# గ్రామాల్లో పింఛన్ల పండుగ

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 31, ప్రభాతవార్త**



పింఛన్ అందచేస్తున్న టిడిపి నాయకుడు ఆంజనేయులు

ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఓడిచెరువు మండలంలో ఓ పండుగలా జరిగింది. ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు, అధికారులు సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో పింఛన్‌ను ఒక రోజు మందుగానే పంపిణీ చేశారు. మండలంలో 7725 మంది పింఛన్ లబ్ధిదారులు కాగా శనివారం 7174 మందికి 92.45 శాతం రూ 30821000 నగదును పంపిణీ చేశారు. దీంతో లబ్ధిదారుల మోములో చిరునవ్వులు పూసినట్లు టిడిపి నాయకులు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఎవరీ అండలేకపోయినా పెద్ద కొడుకు చంద్రబాబు ఉన్నాడన్న ధైర్యంతో జీవితం కొనసాగిస్తామని సంతోషం వెలిబుచ్చారన్నారు. ఒక్క రోజు ముందుగానే పింఛన్లు అందించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# మధ్యాహ్న భోజన కార్మికులు ఏం పాపం చేశారు

**- ప్రభుత్వ కార్యక్రమాలలో రాజకీయాలు చేయొద్దండి...**

**- గత ప్రభుత్వ విధానాలు పునరావృతం చేయొద్దండి..**

**- అధికార పార్టీకి సిఐటియు విజ్ఞప్తి**

**అనంతరం, ఆగస్టు 31, ప్రభాతవార్త బ్యూరో:**

మధ్యాహ్న భోజన కార్మికుల బలవంతపు తొలగింపులు నేటికి ఆగలేదని, గత 23సంవత్సరాల నుండి పనిచేస్తున్న వర్కర్లను మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, మా వాళ్లనే పనిలో పెడతామంటూ ఎలాంటి తప్పులు లేకపోయినా అనంతపురం జిల్లాలలో కూటమి నాయకులు నిర్ధాక్షణ్యంగా వర్కర్లను బయటకు పంపిస్తున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఓ ప్రటన విడుదల చేస్తూ మాట్లాడారు. విద్యాశాఖ అధికారి, కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్లను కూడా లెక్క చేయడం లేదని, స్థానిక రాజకీయ నాయకులు ఏది చెప్తే అది చేస్తున్న ఎంఈఓలు, ముఖ్యమంత్రేమో మా ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవు అని చెప్పన్నారన్నారు. కింది స్థాయిలో మాత్రం కక్ష సాధింపు చర్యలు మహిళలపై చేస్తున్నారన్నారు. ఇది చాలా దుర్మార్గ మైందని, జిల్లా వ్యాప్తంగా సుమారు 670స్కూళ్లలో 1500మంది పైగా మహిళలను రోడ్డుపాటు చేశారన్నారు. ఏ నేరం చేసి బయటికి వస్తున్నారో తెలియని వర్కర్లు 23సంవత్సరాలు ఆ పనిలోనే మగ్గిపోయారన్నారు. ఇప్పుడు బయటకు వచ్చి ఏం చేయాలో దిక్కుదోచని పరిస్థితిలో ఉన్నారని, ఇంత మంది మహిళల ఉసురుపోసుకుంటున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు మధ్యాహ్న భోజన కార్మికులు తొలగింపులు జరుగుతూనే ఉన్నాయన్నారు. శనివారం కూడా ఆత్మకూరు మండలంలోని జడ్పిహెచ్ స్కూల్ కార్మికురాలు జయమ్మ, బొమ్మనహాళ్ మండలంలోను తొలగించారన్నారు. వీరిని ఎందుకు తొలగించారో అర్థం కావడం లేదన్నారు. తొలగించిన వారందరినీ వవెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైభవంగా శ్రీకృష్ణుని శోభామాన యాత్ర

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 31, ప్రభాతవార్త**

త్రైత సిద్ధాంత ప్రభోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీకృష్ణుని శోభామాన యాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు 26 స్థానిక శివాలయంలో సమీపంలోని బస్‌సెల్టర్‌లో శ్రీకృష్ణుని విగ్రహన్ని కొలువు దీర్చారు. ప్రతి రోజూ ఉదయం సాయంకాలం జ్ఞాన రీత్యా నిత్యపూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి శనివారం వీధుల్లో నందగోపాలుడిన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రభోధ సేవాసమితి ఇందూ జా న్న వేదిక ఉంట్లవారిపల్లి కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ, సభ్యులు నాగరాజు, రంగప్ప, చిన్నకులమ్మ, లక్ష్మీదేవి, తిరుపతయ్య, గణేష్, ప్రవీణ్, సురేష్, శ్రీనివాసులు, చంద్ర, పద్మ, సునీత, పంచాయితీ కార్యదర్శి రామలింగారెడ్డితో పాటు గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీకృష్ణున్ని ఊరేగిస్తున్న భక్తులు

# ఏపిని జగన్ అప్పుల పాలు చేశాడు

**-సిఎం చంద్రబాబు ఏపిని అభివృద్ధి వైపు తీసుకెళుతున్నారు**

**-పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి**



పెన్షన్లు అందచేస్తున్న దృశ్యం

**అమడగూరు. ఆగస్టు 31 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌ను జగన్ అప్పుల పాలు చేశాడని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. మండలంలో శనివారం నిర్వహించిన ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా వారికి మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అప్పులపాలైనప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధైర్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళుతున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఫించన్ మొత్తాన్ని 3 వేల నుండి 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. పెంచిన ఫించన్లతో ఈ రోజు అవ్వాతాతలు, వింతుంతువులు, వికలాంగులు ఆనందంగా వున్నారన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరు నింపుతామన్నారు. అమడగూరు మండలంలో అన్ని గ్రామాలకు తాగునీరు అందించేందుకు 115 కోట్ల రూపాయల నిధులు మంజురైనట్లు తెలిపారు. అనంతరం మండలంలోని మలకవారిపల్లితాండా, తుమ్మల, కొట్టువారిపల్లి గ్రామాల్లో లబ్దిదారులకు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రామనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ మునెప్ప, టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంబాబునాయుడు, రాష్ట్ర ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి కాలేనాయక్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, టైలర్ రమణ, కిష్టప్ప, రామచంద్ర, మల్రెడ్డి, నాగేంద్రరెడ్డి, చంద్ర, ఈశ్వర్‌రెడ్డి, బిజెపి శరత్‌కుమార్‌రెడ్డి, రామ్‌లాల్, నంజప్ప, బోడెప్ప, రామకృష్ణ, రెడ్డప్ప, భాస్కర్, జాకీర్, జయచంద్ర, ఔళిబాబా, తుమ్మల రహంతుల్లా, మండల డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో శ్రావణమాసం పూజలు



శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

**అమడగూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త**

శ్రావణమాసం పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీవీరాంజనేయస్వామి, అభయాంజనేయస్వామి, శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో, మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామస్వామి ఆలయంలో, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో. పిచ్చలకొండ వీరాంజనేయస్వామి ఆలయంలో, అమడగూరు అభయాంజనేయస్వామి ఆలయంలో, బిల్లూరు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని టెంకాయలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. హాజరైన భక్తులకు అర్చకులు పంచామృతం, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి



మాట్లాడుతున్న సిఐ

**కదిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటికి బానిసలైతే ఉజ్వల భవిష్యత్తు పాడువుతుందని కదిరి అప్‌గ్రేడ్ సిఐ మోహన్ పేర్కొన్నారు. కదిరి రూరల్ మండలంలోని ఎరుకవలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సిఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ఎంతో మంది యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసై వారి చేతులారా బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. చెడు అలవాట్లకు బానిసై పోలీసులకు పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్నా, తరలిస్తున్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా సైబర్ మోసాలు ఎక్కువ జరుగుతున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే తనకు 944090188, 100, 1930కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌరహక్కులపై అవగాహన కల్పించిన ఎస్‌పి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌పి రత్న

**అమడగూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండలంలోని తుమ్మల పంచాయతీ మలకవారిపల్లి ఎగువతాండాలో శనివారం పౌరహక్కులపై శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఇతర కులాల వారి ఎవరైనా వారిని కించపరిచి మాట్లాడినా వారికి భంగం కలిగించే విధంగా చర్యలు చేపడితే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలకు ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పిస్తూ గిరిజనుల అభివృద్ధి ఎలా చెందాలని, కొన్ని సందర్భాల్లో వారికి న్యాయం జరగని సమయంలో ఆయా శాఖల అధికారుల వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలని ఎస్‌పి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి, తహాశీల్దార్ రామనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ మునియప్ప, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**అమడగూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త**

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని ఎస్ఐ వెంకటనారాయణ తెలియచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వినాయకుని విగ్రహం ఏర్పాటు చేయాలనుకునే వారు ఆన్‌లైన్ ద్వారా పోలీసులకు వినతిపత్రం అందచేయాలన్నారు. పోలీసుల సూచనలు, నిమజ్జనం కోసం కేటాయించిన రూట్, స్థలం తప్పక పాటించాలని ఎస్ఐ తెలియచేశారు.

# మురుగునీటి సమస్యను పరిష్కరించండి

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**



కమీషనర్‌తో మాట్లాడుతున్న కౌన్సిలర్ విజయ్‌కుమార్

పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మురుగునీరు రోడ్డుకు అడ్డుగా వుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో కౌన్సిలర్ విజయ్‌కుమార్ మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం మున్సిపల్ కమీషనర్ ఆ ప్రాంతానికి చేరుకుని మురుగునీటిని పరిశీలించి తొలగించేందుకు చర్యలు చేపడతామని కౌన్సిలర్‌కు తెలియచేశారు.

# 30వ వార్డులో ఫింఛన్ల పంపిణీ



ఫింఛన్ అందచేస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున, తదితరులు

**తాడిపత్రిఅర్బన్, 31 ప్రభాతవార్త**

పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లో శనివారం ఎన్‌టిఆర్ భరోసా సామాజిక ఫింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, సచివాలయం సిబ్బంది వార్డులోని ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు లబ్దిదారులకు ఫింఛన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. సెప్టెంబర్ 1వతేదీ ఆదివారం కావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 31వతేదీనే ఫింఛన్ల పంపిణీని నిర్వహించడం జరిగిందని కౌన్సిలర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గన్నెవారిపల్లికాలనీలో ఫింఛన్ల పండుగ

**తాడిపత్రిరూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త**



ఫింఛన్ అందచేస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీలో శనివారం ఎన్‌టిఆర్ భరోసా ఫింఛన్ల పండుగ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సూచనల మేరకు ఫింఛన్‌దారులకు ఉదయం 5 గంటలకే ఇంటి వద్దకు వెళ్లి ఫింఛన్లు పంపిణీ చేశారు. సెప్టెంబర్ 1వతేదీ ఆదివారం కావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 31వ తేదీనే ఫింఛన్ల పంపిణీని నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సచివాలయం సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఫింఛన్లను పంపిణీ చేశారు. ఈ ఫింఛన్ల పంపిణీని టిడిపి నాయకులు ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి, జగ్గారెడ్డి అలియాస్ దేరంగుల వెంకటరమణ, దేరంగుల మణికంఠ తదితరులు పర్యవేక్షించారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన విజయ్‌కుమార్

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**



ఫింఛన్ అందచేస్తున్న కౌన్సిలర్ విజయ్‌కుమార్

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను శనివారం పట్టణంలోని నందలపాడులో కౌన్సిలర్ విజయ్‌కుమార్ లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సూచనల మేరకు వార్డులోని 330 మంది వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను అందచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 31వతేదీనే ఫింఛన్ల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెన్షన్ల పంపిణీని ఒక జాతరలా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ నారాయణస్వామి, మున్సిపల్ సిబ్బంది షాకీర్ పాల్గొన్నారు.

# పేదల దేవుడు చంద్రబాబు

**- ఫింఛన్ల పంపిణీలో -ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి 'పల్లె'**



ఫింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**నల్లమాడ ఆగస్టు 31 ప్రభాతవార్త,**

రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన పేదల దేవుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని యర్రవంకపల్లి, రెడ్డిపల్లి, నల్లశింగయ్యగారిపల్లి, నల్లమాడ, దొన్నికోట గ్రామాలల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలను అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్, ఎంపీడీఓ, మండల కన్వీనర్ మైలేశివశంకర, పులగంపల్లి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, చిట్టిబాల రాజారెడ్డి, సలాంఖాన్, మైలే రామచంద్ర పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, మాజీ మంత్రి ని కలిసిన సిఐ

**నల్లమాడ ఆగస్టు 31 ప్రభాతవార్త,**

నల్లమాడ సిఐగా బాధ్యలు స్వీకరించిన వై.నరేంద్రరెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. నల్లమాడ సర్కిల్ పరిధిలోని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని సిఐ వై.నరేంద్రరెడ్డికు సూచించారు.



ఎమ్మెల్యే,మాజీ మంత్రికి పుష్ప గుచ్చం అందజేస్తున్న సిఐ

# వాయుపుత్ర వీరాంజినేయ

## - ఆంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు - స్వామివారి సేవలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




ప్రత్యేక అలంకరణలో ఉన్న ఆంజనేయస్వామి, స్వామివారిని దర్శించుకుంటున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివవాసులు

**డి.హీరేహాళ్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వాయుపుత్ర వీరాంజినేయ అనే నామస్మరణం మురడి ఆలయంలో మారు మోగింది. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో భక్తులు స్వామివారి నామస్మరణం తో మొక్కులు తీర్చుకున్నారు. డి.హీరేహాళ్ మండలం లోని మురడి గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఆంజినేయ స్వామి ఆలయంలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం పోటెత్తి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసంలో ఆనవాయితీగా వస్తున్న మూడూ ఆంజినేయస్వామిల దర్శనంలో భాగంగా భక్తులు మురడి ఆంజినేయస్వామిని దర్శించుకొని అనంతరం బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు ఆంజినేయస్వామిని దర్శించుకుని, గుంతకల్లు సమీపంలోని కసాపురం ఆంజినేయస్వామి దర్శనం కు వెళ్లారు. మురడిలల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో బందోబస్తును ఏర్పాటుచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టి ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రించారు. శ్రావణ చివరి శనివారం పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. పూజల్లో భాగంగా అర్చకులు రామాంజినేయులు బృందం వేకువజామునే స్వామిరిని శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవతో స్వామివారికి పుష్పాబిషేకం, కుంకుమార్చన లాంటి పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు ఆలయ అర్చకులు పూర్వకుంభాల తో స్వాగతం ఫలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. స్వామివారి ఆలంకరణ తదితర పూజా కార్యక్రమాలు ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు. అలాగే మురడి ఆంజినేయ స్వామి వారి దర్శనం కోసం జిల్లాలో పలు ప్రాంతాలతో పాటు సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంతంలోని పలు ప్రదేశాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, నాగల్లి రాజు, కాదలూరు మోహన్‌రెడ్డి, గంగాధర, తహసీల్దార్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ మిషన్,టిడిపి కూటమి అధ్వర్యంలో గ్రామపంచాయతీలకు ట్రాక్టర్ల పంపిణీ

## - గ్రామాల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యమే ముఖ్యం - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



ట్రాక్టర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, ఆగస్టు 31 ప్రభాతవార్త** గ్రామాల్లో పారిశుద్ధ్యం అమలుతో పాటు పరిసరాలను పరిశుభ్రతగా ఉంచడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా ఎన్‌డిఏ, టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నాయని, ఇందులో భాగంగానే స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ అంధ్ర ప్రదేశ్ అధ్వర్యంలో గ్రామ పంచాయతీలకు టాక్టర్లను మంజూరు చేసి, గ్రామపంచాయతీ అధికారులకు, సర్పంచుకు అందజేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. శనివారం తెలుగుదేశం పార్టీ ప్రజావేదిక వద్ద పలు గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లను అయా సంబందిత పంచాయతీలకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచగల్గితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందువల్ల స్వచ్ఛత కోసం పారిశుద్యాన్ని అమలు చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రెండు విడతలుగా సుమారు 30 గ్రామ పంచాయతీలకు కొత్త ట్రాక్టర్లను అందజేసినట్లు తెలిపారు. మిగిలిన గ్రామ పంచాయతీలకు త్వరలోనే కొత్త ట్రాక్టర్లను సమకూర్చుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, గోళ్ల రమేష్, పార్లమెంటు ఉపాధ్యక్షులు వై.పి.రమేష్; కరణం మల్లికార్జునబాబు, ప్రభావతి,పాలవెంకటాపురం రామ్మోహన్,పాపంపల్లి రామాంజనేయులు,సునీల్ తదితతరులు పాల్గొన్నారు.

# వినాయకచవితి ఉత్సవాలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయండి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 31 ప్రభాతవార్త** వినాయకచవితి ఉత్సవాలు, నిమజ్జనం కోసం పకడ్బంధీగా అన్ని శాఖల అధికారులు సహకా రంతో గణేష్ ఉత్సవ కమిటీల సమన్వయంతో జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించాలని ఇందుకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ కోరారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వినాయకచవితి ఉత్సవాల నిర్వహణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్

అధికారులు, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు సమన్వయం పాటించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పి జగదీష్ మాట్లాడుతూ వినాయక మహోత్సవ కమిటీ నిర్వహణ, నిమజ్జనం కమిటీలతో ముందుగానే ఆన్‌లైన్ యాప్ ద్వారా నమోదు చేసి 500 రూపాయల చలానా కట్టి అనుమతులు తీసుకోవాలన్నారు. సమన్వయంతో పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుం డా తగు వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. అనంతపురం నగరం లో మున్సిపల్ కార్పోరేషన్ సహకార సమన్వయంతో వినాయక నిమజ్జనం కార్యక్రమాలు చేపట్టాలని అందరూ సహకరించాలన్నారు. మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని వుండదన్నారు. బ్లీచింగ్, శానిటేషన్, తాగునీరు. స్టేజి, లైటింగ్ ఏర్పాట్లు, బారికేడింగ్ పోలీసు వారి సమన్వయంతో చేసుకోవాలన్నారు. నిమజ్జనం కార్యక్ర మానికి తగిన నీటి నిల్వలు వుండేలా చూడాలన్నారు. అంబులెన్స్, ప్రథమ చికిత్స ఏర్పాటు వుండాలన్నారు. ఇరిగేషన్ అధికారులు నిమజ్జనం పాయింట్లు గుర్తించాలన్నారు. గుత్తి రోడ్డులోని కెనాల్‌లో నిమజ్జనం ముందు రోజు నీళ్ల ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పవర్ కట్ లేకుండాల చూడాలన్నారు. విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుంటే వాటిని సరిచేయాలన్నారు. అన్ని పట్టణాలు, మండలాల్లో పోలీసు, రెవెన్యూ, మండల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి మండపానికి సంబంధించి కమిటీ సభ్యుల వివరాలు ముందుగా తీసుకోవాలన్నారు. రాత్రి 10 నుండి ఉదయం 6 వరకు ఎలాంటి మైకు, లౌడ్ స్పీకర్, డిజె వాడరాదన్నారు. ప్రశాంతంగా వినాయక మహోత్స వాలు జరిగేలా అందరూ సహకరించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఎఓ మారుతి, అనంతపురంరూరల్ తహశీల్దార్ హరికు మార్, అనంతపురం నగరపాలక అడిషనల్ కమీషనర్ శ్రీహరిబాబు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, అనంతపురం ఆర్డీఓవసంతబాబు, గుంతకల్లుఆర్డీఓ శ్రీనివాసులు రెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణిసుస్మిత, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌సి సంపత్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ ఎహసాన్‌బాషా, వినాయకమహోత్సవ కోఆర్డినేషన్ కమిటీసభ్యులు రమేష్,రామచంద్రయ్య, పూల చలపతి, ప్రమోద్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠాలు బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర



విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్న ఎమ్మెలే పల్లె సింధూర

**నల్లమాడ ఆగస్టు 31 ప్రభాతవార్త** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఉపాధ్యాయు రాలిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వివరాల్లోకి వెళ్లితే ఫించన్ల పంపిణీలో భాగంగా దొన్నికోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 7వ తరగతి విద్యార్థులకు జీర్ణ వ్యవస్థ పాఠాన్ని బోర్డుపై జీర్ణ ప్రక్రియ బొమ్మ గీసి విద్యార్థులకు మనం తినే ఆహారం ఏ విధంగా జీర్ణం అవుతుంది అనే విధానాన్ని అర్థం అయ్యేలా వివరించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేపల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా అన్నీ పాఠశాలలను సందర్శించి విద్యాబోధన చేస్తానని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాజకీయంగా నిత్యం బిజిగా ఉండే ఎమ్మెల్యే సింధూరరెడ్డి అవసరమైతే తాను విద్యార్థులకు పాఠాలు కూడ బోధించ గలనని రుజువు చేశారు.

# గణేష్ ఉత్సవాల అనుమతులు సులభతరం చేసేందుకు ప్రత్యేక పోర్టల్

## - జిల్లా ఎస్‌పి వి.రత్న



జిల్లాఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి, ఆగస్టు 31, ప్రభాతవార్త** సింగిల్ విండో విధానం ద్వారా గణేష్ ఉత్సవాల అనుమతులు సులభతరతరంగా లభించేందుకు ప్రత్యేక పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న ఒక ప్రకటనలో తెలియజేశారు. వెబ్ సైట్ ద్వారా అనుమతుల ప్రక్రియతో పాటు చాట్‌బాట్ సేవలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అదే విధంగా 7995095800 మొబైల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే చాలని, ఎన్‌ఓసి పత్రం కోసం అనుసరించాల్సిన ప్రక్రియ మొత్తం మీ వాట్సాప్‌కు వస్తుందన్నారు. ఈ విధానంతో ప్రజలు సులభతరంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ మండపాల ఏర్పాటు, ఊరేగింపు నిమర్జనంకు మీ సేవ చలాన రుసుమునుచెల్లించి నిరంభ్యతర పత్రం ఎన్‌ఓసి, క్యూఆర్ కోడ్‌ను పొందవచ్చన్నారు. జిఆల్లలో గణేష్ ఉత్సవాలను నిర్వహించే నిర్వహకులు ఈ సింగిల్ విండో విధానంలో వివరాలను పూర్తీ చేసి అనుమతులు పొందాలని ఎస్‌పి సూచించారు. దరఖాస్తు ఫారంలో దరఖాస్తుదారుని పేరు, ఈ మేయిల్ అడ్రస్, చిరునామా వివరాలు ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో సదరు ఉత్సవాలు నిర్వహించే స్థలం వస్తున్నదని, అన్న విషయాలను గణేష్ విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు వివరాలను పూర్తీ చేయాలన్నారు. గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసుకున్న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రిపూట గణేష్ మండపంలో ముగ్గురు వాలంటీర్లు ఏర్పాటుచేసుకోవాలని, టపాసులు కానీ, అగ్నికి కారణమయ్యే వస్తువులు కానీ ఉంచరాదని, ట్రాఫిక్‌కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, మండల పాల వద్ద వాహనాల పార్కింగ్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని, వాహనాలపై ఎటువంటి అనుమాలు వచ్చినా వెంటనే పోలీసు అధికారులకు తెలియపరచాలన్నారు. నిబంధనలకు అనుగుంగా లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గంటల నుండి ఉదయం 06:00 గంటల వరకు వినియోగించరాదని, మండల పాల వద్ద ఇసుక బస్తాలు,నీటి బకెట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు డయల్‌చేయాలని ఎస్‌పి విజ్ఞప్తి చేశారు.

# ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 31 ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా శరవేగంగా పెన్షన్ల పంపిణీ 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్‌ఐసి వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీని జిల్లాకలెక్టర్ మానిటర్‌చేశారు. పెన్షన్లపంపిణీ వేగవంతంగా చేపట్టేలా సంబంధిత మండల ప్రత్యేకఅధికారులు, డిఆర్‌డిఎఅధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశాలుజారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యంమేరకు పెన్షన్లపంపిణీ పూర్తిస్థాయిలో చేపట్టేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్‌కలెక్టర్ బి.వినూత్న, డిఆర్‌డిఎపిడి ఓబులమ్మ, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, సర్వే ఎడి రూపులనాయక్, ఏపిడి ఈశ్వరయ్య, డిపిఎంలు, డిఆర్‌డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ పద్ధతి మారకుంటే నా స్టైల్లో చర్యలు ఉంటాయి

## - సబ్ రిజిస్ట్రార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కందికుంట




సబ్‌రిజిస్ట్రార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త :** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రజలు ఆస్తుల క్రయవిక్రయాలకు కేంద్రబిందువు అని అలాంటి కార్యాలయంలో వసూళ్ల పేరుతో పేదలకు ఇబ్బందులు కలుగచేస్తే నా స్టైల్లో చర్యలు ఉంటాయని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కందికుంట ఆకస్మిక తనిఖీ చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎవని కావాలన్నా వసూళ్ల పేరుతో పేదలను పదేపదే తిప్పుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తనకు ప్రజలు ఫిర్యాదులు అందాయన్నారు. గతంలో మా కార్యాలయానికి పిలిపించుకుని చెప్పినా మీ పనితీరులో ఎలాంటి మార్పులేదని సబ్‌రిజిస్ట్రార్ శిరీషను మందలించారు. మీకు మా మూళ్లు ఇవ్వందే ఇక్కడ ఏ పని చేయడంలేదని ఇప్పడు మీ కార్యాలయానికి వచ్చి చెబుతున్నాను వారంలోగా మీ పనితీరు మార్చుకోకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి హెచ్చరించారు. కార్యాలయంలో ఉన్న ప్రజలను ఎందుకు వచ్చారు. ఎన్ని రోజుల నుంచి కారా ్యలయం చుట్టూ తిరుగుతున్నారు అంటూ ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పది రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే కార్యాలయానికి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలకు హామీ ఇచ్చారు.

# ఉచిత కంటి పరీక్ష శస్త్రచికిత్సశిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ



కంటి అద్దాలను అందిస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర ఆగస్టు 31 ప్రభాతవార్త;** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శ్రీశారదాదేవి ఉచిత కంటి పరీక్ష మరియు శస్త్రచికిత్స శిబిరంను శనివారం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించారు. శ్రీశారదాదేవి కంటి ఆసుపత్రి, స్వామి వివేకానంద ఆరోగ్యకేంద్రం, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రయోజకత్వం, నయోనిక ఐకేర్ ఛారిటబుల్ ట్రస్ట్ బెంగళూరు, సిద్ధార్థ మెడికల్ కాలేజ్ టుమకూరు వారు సంయుక్తంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీ పాఠశాలల్లో ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైతే చికిత్సలు నిర్వహిస్తామని శ్రీజపానంద స్వామీజీ తెలిపారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ శ్రీజపానంద స్వామీజీ ఎన్నో సేవలను చేశారని కొనియాడారు. ప్రభుత్వాలు కూడా చేయలేని ఎన్నో సేవలను చేశారని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలను అందిస్తామని కంటి అద్దాలు సరిపోకపోతే ఆవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని జపానందస్వామిజీ చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం ఆషామాషీ కాదని ఎక్కువ ఖర్చుతో కూడుకొన్న కార్యక్రమం అని శ్రీజపానంద స్వామీజీ ఉచితంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, మునిసిపల్‌కమీషనర్ మరియు శ్రీశారదాదేవి కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# దులీప్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 31 ప్రభాతవార్త** నగరంలోని ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహించే దులీప్ ట్రోఫీని అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌లో నిర్వహించే దులీప్ ట్రోఫీపై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, ఆర్డీటి, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురంలో మొట్టమొదటిసారి నిర్వహించే దులీప్ ట్రోఫీ కోసం జిల్లా యంత్రాంగం తరుపున అన్ని రకాల సహకారం అందించాలన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 నుండి 22వతేదీ వరకు నిర్వహించే దులీప్ ట్రోఫీలో భారత క్రికెట్ జట్టు క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఆర్డీటి స్పోర్ట్స్ విలేజ్‌కు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని దాని నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఫైర్ సేఫ్టీ, డిజాస్టర్ రెస్పాన్స్ మెకానిజం పాటించాలన్నారు. క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో మెడికల్ అరెంజ్‌మెంట్స్ చేయాలని, మంచి నైపుణ్యం గల డాక్టర్లను నియమించాలన్నారు. అనంతపురం నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల జాబితాను తయారు చేయాలని, అంబులెన్స్‌లను సిద్ధంగా వుంచాలని, అవసరమైన మందులను, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో వుంచాలని, పిహెచ్‌సి సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రతి టీంకు సంబంధించి ఒక లైజన్ ఆఫీసర్‌ను నియమించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియచేయాలన్నారు. జిల్లాలోని అధికారులు దులీప్ ట్రోఫీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ఆదిత్యవర్మ, మున్సిపల్ అడిషనల్ కమీషనర్, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిఎస్‌డిఓ షఫీ, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, కుమార్, రంజీ క్రికెటర్ షాబుద్దీన్, కోచ్ యుగంధర్, ఆంధ్ర మీడియా కో ఆర్డినేటర్ రాజగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులతో సమానంగా హోంగార్డుల విధులు

## - రాయలసీమ రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్‌కుమార్



పరేడ్‌ను పరిశీలిస్తున్న రాయలసీమ రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్‌కుమార్



పరేడ్ గౌరవ వందనం స్వీకరిస్తున్న కమాండెంట్ మహేష్‌కుమార్

**పుట్టపర్తి, ఆగస్టు 31, ప్రభాతవార్త** హోంగార్డులు పోలీస్ శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందు కుంటున్నారని రాయలసీమ రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా పరేడ్ మైదానం నందు హోంగార్డులపరేడ్‌ను ఆయనతనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ హోంగార్డులను ఉద్దేశించిమాట్లాడుతూ, విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏదైన సమస్య వచ్చినప్పుడు వెంటనే సబ్ డివిజన్ హోంగార్డు ఇంచార్జ్‌లకుగాని, లేదా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌కు గాను, తీవ్రమైన సమస్య వచ్చినప్పుడు ఆర్‌ఐ ద్వారఆ ఉన్నతాధికారులకు తెలియజేయడం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టికి పెట్టాలని, తరచూ వైద్యపరీక్షలు చేయించుకోవాలని, సమస్యలను సకాలంలో గుర్తించి వైద్య చికిత్సలు తీసుకోవాలని సూచించారు. అలాగే హోంగార్డుల సంక్షేమానికి చేపట్టిన, చేస్తున్నచర్యలను గుర్తించి వివరించారు. అనంరతం హోంగార్డులు పలు సమస్యలను కమాండెంట్ మహేష్‌కుమార్‌కు విన్నవించగా,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి జడ్‌విజయ్‌కుమార్, ఆర్ఐలు చంద్రశేఖర్, ఆర్‌ఎస్ఐ, ఎఆర్‌ఎస్ఐ, హోంగార్డులు పాల్గొన్నారు.

# బూదగవిలో జరిగిన ఫారమ్‌పాండ్ పనుల్లో అక్రమాలు..!

## - బినామీ కూలీల పేరుతో రూ.2.10 లక్షలు స్వాహా
## - సమగ్ర విచారణ జరుపాలంటున్న గ్రామస్థులు



దివ్యాంగులు కూలిపని చేసినట్టు అతనికి రూ.1800 వేతనం వేసిన దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 31 ప్రభాతవార్త** మండల పరిధిలోని బూదగవి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రైతుల పొలాల్లో జరిగిన రెండు ఫారమ్‌పాండ్ పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పని చేయని దాదాపు 30 మంది బినామీ కూలీలను సృష్టించి జరుగని పనులను దాదాపు 2.10 లక్షల రూపాయలను దోచేసినట్లు తెలుస్తోంది. ఇంజనీరింగ్ కన్సల్టెంట్ చెక్ మెజర్‌మెంట్ లేకుండా, క్షేత్ర సహాయకుడికి సైతం తెలియకుండా 01-08-2024 నుండి 31-08-24 వరకు నాలుగు వారాలకు బిల్లులు చేసుకొని తిలా పాపం తలా పిడికెడు అన్నట్టు సంబంధిత అధికారులు, సిబ్బంది దిగమింగారని గ్రామస్థులు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన దివ్యాంగుడు ఈశ్వరప్ప అనే వ్యక్తి సైతం ఉపాధి పనిచేసినట్లు అతనికి రోజుకు 300 రూపాయల కూలీ పడిందని 1,800 రూపాయలు బిల్లు వేయడం విశేషంగా చెప్పాలి. కష్టపడి పనిచేసిన వారికి వేతనాలు వేయకుండా పనిచేయని వారికి 310 కూలీలు వేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫారమ్ పాండ్ పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలపైనే కాకుండా గత 5 సంవత్సరాల కాలంలో గ్రామంలో జరిగిన ఉపాధిహామీ పనులపై కూడా జిల్లా కలెక్టర్ స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి ఇందుకు బాధ్యులైన అవినీతి అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకొని వారు దిగమింగిన డబ్బును రికవరీ చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.